క్లుప్తంగా

నేడు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

మడికొండ: 46వ డివిజన్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథులుగా మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, అరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ మునిగాల సరోజన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

3న గురుపౌర్ణమి వేడుకలు



రామన్నపేట: సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో జూలై 3వ తేదీన వరంగల్ ఎల్లంబజార్‌లో నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకలను భక్తులు విజయవంతం చేయాలని సాయి సేవాదళ్ అధ్యక్షుడు ఆరుట్ల శ్రీనివాస్ కోరారు. ఈమేరకు వేడుకల పోస్టర్లను వరంగల్ ఏసీపీ బోనాల కిషన్‌తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఏకనామ మహాయజ్ఞం, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఉదయం 6గంటల నుంచి మరుసటి రోజు 6గంటల వరకు ఓం సాయి శ్రీ సాయి.. జయ సాయి.. జయ సాయి అనే ఏకనామ జపాన్ని నిర్విరామంగా కొనసాగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, మల్లేశ్, సాయి సేవాదళ్ కార్యనిర్వాహక సభ్యులు నాగేశ్వర్‌రావు, మహేష్, కిశోర్, వేముల శ్రీనివాస్, శివకుమార్ పాల్గొన్నారు.

తిరుపతిలో చీఫ్‌విప్ దంపతులు



హన్మకొండ: తిరుమల, తిరుపతి దేవస్థానం కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ దంపతులు కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరుడికి మొక్కులు చెల్లించుకున్నారు.

రైల్వే స్టేడియంలో స్వచ్ఛభారత్



కాజీపేట రూరల్: ఆజాదీ కా అమృత్ మహోత్సవ రెండవ విడతలో భాగంగా కాజీపేట రైల్వే స్టేడియంలో రైల్వే ఇన్‌స్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేడియంలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని కమిటీ సభ్యులు తొలగించారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, కమిటీ నాయకులు రాజయ్య, రాజేశ్వర్, ప్రశాంత్, రఘు, రవికిరణ్, ప్రవీణ్, ప్రశాంత్, దేవిప్రసాద్, సాయిరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్, కమిషనర్‌ను కలిసిన క్రెడాయ్ పాలకవర్గం



మేయర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సభ్యులు

వరంగల్ అర్బన్: ఇటీవల ఎన్నికైన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) నూతన కార్యవర్గ సభ్యులు బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను శనివారం వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందచేయగా, నూతన పాలకవర్గ ప్రతినిధులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో క్రెడాయ్ అధ్యక్షుడు ఎరబెల్లి తిరుపతి రెడ్డి, జాయింట్ సెక్రటరీ జారతి మనోహర్, ఉపాధ్యక్షులు శాఖమూరి అమర్, మందల రవీందర్, కోశాధికారి వెంకట మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వరుణ్ అగర్వాల్, ఈసీ నెంబర్లు రఘువీర్, సలీం పాల్గొన్నారు.

యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా అనిల్



కరీమాబాద్: యోగా అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా శేర్ల అనిల్‌కుమార్ నియమితులయ్యారు. రంగశాయిపేటకు చెందిన అనిల్‌కుమార్ న్యాయవాదిగా పనిచేస్తూనే యోగా విస్తరణకు కృషి చేస్తున్నారు. ఈమేరకు అనిల్‌కుమార్‌ను అధ్యక్షుడిగా నియమించినట్లు ఆల్ ఇండియా జూడో ఫెడరేషన్ కోశాధికారి బైరబోయిన కైలాష్‌యాదవ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతాప్‌నగర్‌లో దుర్గంధం

- డ్రెయినేజీలు లేక ఇబ్బందులు
- ఇళ్ల మధ్యనే నిలుస్తున్న మురుగునీరు
- రోగాల బారిన స్థానికులు
- సమస్య పరిష్కరించాలని విన్నవించినా పట్టించుకోని అధికారులు, పాలకులు



ఇళ్ల మధ్య నిలిచిన మురుగునీరు

కాశిబుగ్గ: వరంగల్ 18వ డివిజన్ ప్రతాప్‌నగర్‌లో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు ఎక్కడపడితే అక్కడ నిల్వ ఉంటోంది. దుర్వాసన వస్తుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాలనీలో సీసీ రోడ్లు నిర్మించిన అధికారులు.. పక్కా డ్రెయినేజీలను విస్మరించడంతో ఇళ్లలోని మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం వస్తోందని స్థానికులు వాపోతున్నారు. మురుగునీరు కారణంగా పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఫలితంగా ఈగలు, దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్మార్ట్ సిటీ అంటూ గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు.. అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని ప్రతాప్‌నగర్ వాసులు విమర్శిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

పట్టింపు కరువు



ప్రతాప్‌నగర్‌లో దశాబ్ద కాలంగా మురుగునీటి సమస్య వేధిస్తోంది. కాల్వలు నిర్మించకపోవడంతో ఇళ్లలోని నీరు ముందుకు సాగడం లేదు. వ్యర్థాల నిల్వతో దుర్వాసన వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

– సందెల లాజర్

డ్రెయినేజీలు నిర్మించాలి



ప్రతాప్‌నగర్‌లో మురుగునీటి సమస్య వేధిస్తోందని ఈక్రమంలో డ్రెయినేజీలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మురుగునీటి కాల్వలు లేకపోవడంతో వ్యర్థాలు నిలిచి దుర్వాసన వస్తోంది. దాంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోంది. అధికారులు స్పందించి ప్రతాప్‌నగర్‌లో డ్రెయినేజీలు నిర్మించాలి.

– ఐత సురేష్, స్థానికుడు



రోడ్డు పక్కన ఉన్న కచ్చా డ్రెయినేజీ



డ్రెయినేజీలో సంచరిస్తున్న పందులు



పేరుకుపోయిన మురుగునీరు

వినియోగదారుల హక్కులు కాపాడుకోవాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కమిషన్ ప్రతినిధులు

కాశిబుగ్గ: వినియోగదారుల హక్కులకు భంగం కలిగితే న్యాయం కోసం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్‌ను ఆశ్రయించవచ్చని కమిషన్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ సాయి రమేష్, అడ్మిన్ చైర్మన్ డాక్టర్ రామానుజస్వామి, రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి తెలిపారు. వినియోగదారుల హక్కులు, రక్షణపై వరంగల్ రైల్వే స్టేషన్‌లో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టంపై అందరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఏ వస్తువును కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. అనంతరం, స్టేషన్‌లోని ప్లాట్‌ఫాంలలో ఎమ్మార్పీ ధరలకు వస్తువులు అమ్ముతున్నారా లేదా అని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల హక్కుల చట్టానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ బాలరాజు, కమిషన్ సభ్యులు సాంబమూర్తి, రామ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, ధనుంజయ్, జగదీశ్వర్ రావు, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళలకు అండగా 'సఖి'



మాట్లాడుతున్న సఖి వన్‌స్టాప్ వర్కర్ వినీల

కాజీపేట అర్బన్: ఆపదలోని మహిళలు, బాలికలు సఖి వన్‌స్టాప్ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సఖి వన్‌స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ వినీల సూచించారు. 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి గ్రామంలో సఖి వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో తరాలపల్లిలోని టైలరింగ్ కోచింగ్ సెంటర్‌లోని మహిళలకు మహిళా చట్టాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినీల మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో సఖి వన్‌స్టాప్ సెంటర్ ఆపదలోని మహిళలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ఆపదలోని మహిళలు 0870 – 2452112 లేదా టోల్‌ఫ్రీ నంబర్ 181లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సఖి వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది హరిత, టైలరింగ్ నిర్వాహకులు రేఖ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కరువు



నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలోని డీఈఓ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక ఫీజులు నియంత్రించాలని కోరారు. అనంతరం, డీఈఓ కార్యాలయం ఏడీ రాంకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ హనుమకొండ జిల్లా కన్వీనర్ నిఖిల్, వరంగల్ మహానగర కార్యదర్శి సుజిత్, బాధ్యులు అరుణ్, సంజీవ్, భరత్, మనోజ్, శ్రీనివాస్, హరిచరణ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వరంగల్: లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రమేష్

వరంగల్: వరంగల్ 3వ డివిజన్ ఆరెపల్లి గ్రామానికి చెందిన బొమ్మగాని శ్రీనివాస్, సమ్మక్క, పైడిపల్లి గ్రామానికి చెందిన మౌలానా, లతకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1,07,500 విలువగల చెక్కులను బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శనివారం అందజేశారు. అనంతరం, ఆరెపల్లి గ్రామానికి చెందిన బొమ్మ కొమురమ్మ ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను షీబారాణి, పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు జన్ను అనిల్‌కుమార్, బుద్దె వెంకన్న, ఆదాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బ బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

హసన్‌పర్తి: ఇటీవల వడదెబ్బకు గురై మృతిచెందిన సిద్దాపురం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి ముస్కు పెంటు కుటుంబానికి రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియాను శనివారం అందజేశారు. ఈమేరకు మృతుడి భార్య సత్యవతికి చెక్కును ఎమ్మెల్యే అరూరి రమేష్ అందించారు. అలాగే, సిద్దాపురం గ్రామానికి చెందిన గిరిధర్‌కు రూ.లక్ష ఇందిరకు రూ.53 వేలు, ముస్కు రాముకు రూ.52 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేణుకుంట్ల సునీత, వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ జక్కుల రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వితంతువులకు బాలవికాస చేయూత



వితంతువులు, వారి పిల్లలతో ప్రతినిధులు

కాజీపేట రూరల్: వితంతువులు, వారి పిల్లలకు బాలవికాస చేయూతనిచ్చి అండగా ఉంటోందని జన వికాస ప్రెసిడెంట్ లూర్దు మర్రెడ్డి అన్నారు. కాజీపేట ఫాతిమానగర్ బాలవికాస ట్రెనింగ్ సెంటర్‌లో వితంతువులు, వారి పిల్లలకు శనివారం చేయూతనందించారు. ఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ సమాజంలో వితంతువులకు ఆపన్నహస్తం, నిత్యావసర సరుకులు, 292 మంది పిల్లలకు ఆర్థిక సాయం, బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసినట్లు వివరించారు. బాలవికాస సోపార్ కెనడా దాతల ద్వారా రూ.11 లక్షలు ఆర్థిక సాయాన్ని అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిద్దిపేట, జనగామ, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల నుంచి 292 యువ వితంతువులు, వారి పిల్లలు, బాలవికాస మహిళా అభివృద్ధి పథకం మేనేజర్ లత, జ్యోతి, సరళ తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో అభివృద్ధి పరుగులు



హన్మకొండ: కరపత్రాలు అందిస్తున్న రావు పద్మ



న్యూశాయంపేటలో.. కరపత్రాలు పంపిణీ చేస్తూ..

హన్మకొండ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా హనుమకొండ వడ్డెపల్లి ఎస్సీ కాలనీ, ఎన్జీవోస్ కాలనీల్లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జన్ను మధు, బీజేపీ 58వ డివిజన్ అధ్యక్షుడు తరుణ్‌రెడ్డి, నాయకులు నల్ల రమేష్, నర్మెట శ్రీనివాస్, గిరి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ చింతల్‌లో ఇంటింటికి బీజేపీ

న్యూశాయంపేట: వరంగల్ తూర్పు నియోజకవర్గం 36వ డివిజన్ చింతల్‌లోని 149వ బూత్‌లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు నాయకులు వివరించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, ఆడెపు మధుసూదన్, పుప్పాల శ్రీనివాస్, శ్రీధర్, శేఖర్, రాజేంద్రప్రసాద్, రాజ్‌కుమార్, మధుకుమార్, మహేష్, రాజు, కిరణ్, కొండి రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి

ఖిలా వరంగల్: బీజేపీ పరిపాలనలోనే పర్యాటక ప్రాంతమైన ఖిలా వరంగల్ అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ అన్నారు. వరంగల్ 38వ డివిజన్ ఖిలా వరంగల్ మధ్య, పడమర కోటల్లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అరుణ్, చంద్రమోహన్, రాజు, శ్రీను, నందు, ప్రవీణ్, కిరణ్, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కేంద్రం వాటా

కాశిబుగ్గ: రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని బీజేపీ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. 18వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బొడ్డు రాకేష్ అధ్యక్షతన లేబర్‌కాలనీలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్, కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, శివరాత్రి నాగరాజు, అనుముల ప్రమోద్, బొట్ల వినయ్, స్వాతి, రమ, రజనీష్‌నేత, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



ఖిలా వరంగల్: కేంద్ర పథకాలను వివరిస్తున్న కుసుమ సతీష్, నాయకులు



కాశిబుగ్గ: లేబర్‌కాలనీలో కేంద్ర పథకాలను వివరిస్తున్న వెంకటరమణ, నాయకులు

పంచాయతీ ఉద్యోగుల సమ్మె నోటీస్



ర్యాలీ తీస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

కాజీపేట: గ్రామ పంచాయతీల్లో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే జులై 6వ తేదీ నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈమేరకు అదనపు కలెక్టర్ సంధ్యారాణికి శనివారం వినతి పత్రం అందజేశారు. వరంగల్, హనుమకొండ జిల్లాల జేఏసీ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చాతల్ల సదానందం, చాగంటి మల్లయ్య, సీఐటీయూ నాయకులు రాగుల రమేష్, వంగ రవిందర్, రావుల రమేష్, తరగం శివ పాల్గొన్నారు.

మహిళపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న కేపీఎంఎస్ కార్యకర్తలు

కాజీపేట: కాజీపేట మండలం కమలాపూర్ మండల కేంద్రంలో ఒంటరి మహిళపై దాడి చేసి దారిని కబ్జా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేపీఎంఎస్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ కలెక్టరేట్‌లో సిబ్బందికి శనివారం వినతిపత్రం సమర్పించారు. కమలాపూర్ గ్రామం నుంచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గురిమిళ్ల రాజు ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. మొగిళిచర్ల లక్ష్మమ్మ కుటుంబంపై దాడికి పాల్పడిన ఉపాధ్యాయుడు భిక్షపతిపై చర్య తీసుకోవాలని కోరారు. బాధితులపై పోలీసులు నమోదు చేసిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని నినాదాలు చేశారు.

ముదిరాజ్‌లకు పాడి కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



నయీంనగర్: మాట్లాడుతున్న అశోక్ ముదిరాజ్



తూర్పుకోట జంక్షన్‌లో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మతో..

నయీంనగర్: ముదిరాజ్ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షమాపణ చెప్పకుంటే కౌశిక్‌రెడ్డిపై ముదిరాజ్‌లు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. ముదిరాజ్‌ల మీద విషం కక్కుతున్న పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సూచించారు. అలాగే, బీఆర్ఎస్ పార్టీ నుంచి అతడిని సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భయ్యా స్వామి, పులి రజినీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, నాయకులు శానబోయిన రాజ్‌కుమార్, జోరుక సమ్మయ్య, నీల గట్టయ్య, చొప్పరి సమ్మయ్య, దేవేందర్, ధర్మసాగర్ జెడ్పీటీసీ పిట్టల శ్రీలత, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, నీల రాజు, పులి ప్రభాకర్, అమర్‌చంద్, ముదిరాజ్ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్: ముదిరాజ్ జాతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ముదిరాజ్ సంఘ ప్రతినిధి పిట్టల కిరణ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఖిలా వరంగల్ తూర్పుకోట హనుమాన్ జంక్షన్‌లో ముదిరాజ్ సంఘ ప్రతినిధులు సిరబోయిన సారంగపాణి, ఎల్లయ్య ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు సుధాకర్, కుమార్, రమేష్, కిషోర్, సూరయ్య, రామస్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.

పాడి కౌశిక్‌రెడ్డిని పదవి నుంచి తప్పించాలి

హన్మకొండ: ముదిరాజ్‌లను అవమానించిన పాడి కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ, విప్ పదవుల నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ మెప్పు పొందేందుకు ముదిరాజ్‌లను కౌశిక్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు తిట్టారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక తెలంగాణ ద్రోహి కౌశిక్‌రెడ్డికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ప్రతిపాదించడాన్ని తెలంగాణ ప్రజలందరు నిరసించారని గుర్తు చేశారు. మహబూబాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారులపై రాళ్లు రువ్విన కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు ప్రభుత్వ విప్ పదవి ఇచ్చి బీసీలపైకి కేసీఆర్ ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు.

పద్మాక్షి అమ్మవారికి పూజలు



హన్మకొండ కల్చరల్: శాకంబరి ఉత్సవాల్లో భాగంగా హనుమకొండలోని హనుమద్గిరి పద్మాక్షిదేవిని దోసకాయ, క్యాబేజీ, దొండకాయ మాలలతో శనివారం అలంకరించి త్రిశతి నామాలతో అర్చనలు నిర్వహించారు. వరంగల్ ఎంజీఎం సమీపంలోని రాజరాజేశ్వరి దేవాలయంలో అర్చకులు ఎల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని మహా వజ్రేశ్వరీదేవిగా అలంకరించి లలిత సహస్ర నామ పారాయణం చేశారు. ఆలయ చైర్మన్ వి. వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలి



రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధ్యులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ చైర్మన్ డాక్టర్ కరుణాకర్‌రావు, కన్వీనర్ డాక్టర్ సాదు రాజేష్, బాధ్యులు కోరారు. ఈమేరకు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. నిరసన కార్యక్రమంలో సంఘం బాధ్యులు సతీష్, రఘువర్ధన్ రెడ్డి, వెంకట గోపినాథ్, ఫిరోజ్ పాషా, మామిడి లింగయ్య, చిర్ర రాజు, నిరంజన్, మాదాసి కనకయ్య, అరూరి సూర్యం, సాంబశివ రావు, సిద్ధార్థ, వినీష్, రంజిత్, రమదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు. తొలుత కొద్దిసేపు పరిపాలన భవనం వద్ద కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నిరసన తెలిపారు.

బక్రీద్‌కు భద్రత కల్పించాలి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: ఈనెల 29న బక్రీద్ పర్వదినం సందర్భంగా ఖిలా వరంగల్ ఈద్గా ప్రాంగణంలో భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని ఈద్గా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్, కార్యవర్గ సభ్యులు కోరారు. ఈమేరకు ఏసీపీ కిషన్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. సామూహిక ప్రార్థనలకు సుమారు 35వేల మంది ముస్లింలు హాజరుకానున్నారని తెలిపారు. ఏసీపీని కలిసిన వారిలో చాంద్‌పాషా, అమ్జద్, యాకుబ్, హస్సేన్, షర్ఫొద్దీన్, ఆశ్రఫ్, అలీయొద్దీన్, సంజరీ, తహేర్, ఎండీ.నిహాల్ పాల్గొన్నారు.